# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 27 జూన్, 2026 | పేజీలు : 06


## జగిత్యాలలో ఇందిరమ్మ గృహ విప్లవం



వివరాలు మెయిన్‌లో...

# ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

*** వైద్యానికి ప్రథమ ప్రాధాన్యమిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం * ఎఎన్ఎం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తాం * రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**ప్రజాపక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల ప్రజలు ఆశీర్వదించి ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంలో ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో పేదలకు అందుబాటులో వైద్యాన్ని తీసుకురావడానికి అనేక చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తో పాటు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చోరవతో జగిత్యాల జిల్లాలో సర్కారు వైద్యాన్ని అన్ని వర్గాల ప్రజలకు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.బీర్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లతో పాటు సిబ్బంది ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు అడగకుండా నే ప్రమాద బీమా కల్పించిందని రాష్ట్రంలోని ఏఎన్ఎంలు ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. మారు మూల మండలమైన బీర్ పూర్ అభివృద్ధికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి తెలిపారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ మారుమూల మండలాల అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు సాధించి మారుమూల మండలాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య సేవలు అందిస్తామని రానున్న రోజుల్లో 24 గంటల పాటు వైద్య సేవలు అందించడానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వివరించారు.జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ ఏడాదిలోని బీర్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు పూర్తి చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హరీష్,జిల్లా వైద్యాధికారి డాక్టర్ శారద, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్,తదితరులు పాల్గొన్నారు.

# సమష్టి కృషితోనే మాదకద్రవ్యాల నిర్మూలన



జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్:** సమిష్టి కృషి తోనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యమవుతుందనిజగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు .అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో గురువారం యాంటీ డ్రగ్స్ 3కె రన్‌ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా అధికారులు, వైద్యులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వివేకానంద స్టేడియం నుంచి ప్రారంభమైన 3K రన్‌ను జిల్లా ఎస్పీ,ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. టవర్ సర్కిల్, న్యూ బస్ స్టాండ్ మీదుగా ఐఎంఏ హాల్ వరకు కొనసాగిన ఈ రన్‌లో వందలాది మంది యువత ఉత్సాహంగా పాల్గొని మాదకద్రవ్యాల నిర్మూలనపై తమ వంతుపాత్ర నిర్వహిస్తామని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వ్యక్తి జీవితాన్నే కాకుండా కుటుంబం, సమాజం,దేశ భవిష్యత్తును కూడా దెబ్బతీసే అత్యంత ప్రమాదకరమైన వ్యసనమని అన్నారు. ముఖ్యంగా యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి విద్య, క్రీడలు, ఉపాధి, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో డ్రగ్స్ విక్రయం, రవాణా, వినియోగంపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటోందని, ప్రజలు కూడా అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రజలు, విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ శాఖలు సమిష్టిగా పనిచేసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ డ్రగ్స్‌కు నో చెప్పుదాం – ఆరోగ్యవంతమైన,సురక్షితమైన సమాజాన్ని నిర్మిద్దాం అనే నినాదంతో ప్రతిజ్ఞ చేశారు.అనంతరం 3కె రన్‌లో విజేతలుగా నిలిచిన యువతకు జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ప్రశంసాపత్రాలు,బహుమతులు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్,డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ఐఎంఏ జగిత్యాల అధ్యక్షులు డా. గుడూరి హేమంత్, కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి,కోశాధికారి డా. కోటగిరి సుధీర్ కుమార్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వైద్యులు, విద్యార్థులు,యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ‘డ్రగ్స్ రహిత తెలంగాణ’ దిశగా ప్రజాప్రభుత్వం




వివరాలు మెయిన్‌లో...

## పింఛన్ల వేట..
# అనర్హులకు సర్కార్ షాక్




వివరాలు మెయిన్‌లో...

# డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ కృషి

## పెద్దపల్లి డిసిపి బి.రామ్ రెడ్డి




ప్రజాపక్షం/పెద్దపల్లి : రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు,అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పెద్దపలిసిఐ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని కళాశాల మైదానం నుంచి జెండా చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం జెండా చౌరస్తాలో మానవహారం ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డిసిపి బి. రామ్ రెడ్డి,పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ హాజరయ్యారు.ఎసిపి జి.కృష్ణ మాట్లాడుతూ,నేటి బాలలే రేపటి ఉత్తమ పౌరులని,దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని అన్నారు.యువత ఆరోగ్యంగా, క్రమశిక్షణతో,మంచి అలవాట్లతో ఎదగాలని,గంజాయి, మద్యం,సిగరెట్లు, ఇతర మాదకద్రవ్యాలు వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివించి వారి మంచి భవిష్యత్తు కోసం శ్రమిస్తున్నారని,వారి ఆశలను వమ్ము చేయకుండా విద్యార్థులు లక్ష్యసాధనపై దృష్టి పెట్టాలని కోరారు. మాదకద్రవ్యాల వ్యసనం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబానికి, సమాజానికి కూడా తీవ్ర నష్టం కలిగిస్తుందని హెచ్చరించారు.తెలంగాణ ప్రభుత్వం మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టిందని పేర్కొంటూ,డ్రగ్స్ వినియోగం,విక్రయం, అక్రమరవాణా లేదా గంజాయి సాగుకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే డయల్100 లేదా టోల్‌ఫ్రీ నంబర్ 1908కు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు .గంజాయి సాగు, అక్రమ రవాణా, విక్రయం లేదా వినియోగంలో పాల్గొనే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించి పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.డీసీపీ బి.రామ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమైన డ్రగ్స్ రహిత రాష్ట్ర నిర్మాణంలో భాగంగా పెద్దపల్లి జిల్లాలో విద్యార్థులకు విస్తృత స్థాయిలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.గత కొన్ని రోజులుగా పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, గోదావరిఖని ఏసీపీ రమేష్,సీఐ ప్రవీణ్ కుమార్‌తో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలను సందర్శిస్తూ డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.డ్రగ్స్ వినియోగం మానవ శరీరంలోని కేంద్ర నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపి ఆరోగ్యాన్ని పూర్తిగా దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి విద్యాభ్యాసంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుని శారీరక,మానసిక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి విద్యార్థి,ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, డ్రగ్స్ రహిత పెద్దపల్లి జిల్లా,డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని డీసీపీ పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులు,ప్రజలతో కలిసి మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, గంజాయి,ఇతర మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు కృషి చేస్తామని డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పెద్దపల్లి ఎస్ఐ నరేష్, రూరల్ ఎస్ఐ మధుకర్,ఎస్ఐ శ్వేతతో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది,విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ‘సర్’ఓటరు పరిశీలన ఫారమ్‌ల పంపిణీలో కూన గోవర్ధన్



ప్రజాపక్షం /మెట్‌పల్లి : మెట్‌పల్లి పట్టణంలోని 10వ వార్డులో నిర్వహించిన సార్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) ఓటరు పరిశీలన ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిఎల్ఓలు, బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా పనిచేసి ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు,చేర్పులు చేసుకోవాలని కోరారు.9వ వార్డు కౌన్సిలర్ నును గొండ నరేష్, బిఎల్ఓలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న సంగారెడ్డి జాయింట్ కలెక్టర్



ప్రజాపక్షం/మల్యాల : జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని సంగారెడ్డి జాయింట్ కలెక్టర్ మాధురి శుక్రవారం దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న ఆమె ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.దర్శనం అనంతరం అర్చకులు వేదాశీర్వచనం అందించి,స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ,సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం



ప్రజాపక్షం /పెగడపల్లి : మండల పరిధిలోని సుద్దపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది.గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు కంకునాల లక్ష్మి గంగయ్య నూతన గృహాన్ని సర్పంచ్ ఐతరవేణి లక్ష్మణ్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బుర్ర రాములు గౌడ్ కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవానికి సొంతింటి కల సాకారం చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. నూతన గృహప్రవేశం చేసిన లబ్ధిదారుల కుటుంబానికి వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కడారి తిరుపతి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీరాం అంజయ్య, నాయకులు సింగసాని స్వామి, మొకినపల్లి గోపాల్, శ్యామ్ సుందర్ రెడ్డి,ఉప సర్పంచ్ కస్తూరి శ్రీనివాస్,స్థానిక వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడి తల్లి హఠాన్మరణం



ప్రజాపక్షం/ముత్తారం:పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం కాసర్లగడ్డ గ్రామంలో విషాదం నెలకొంది.కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోలా విజయ్ గౌడ్ తల్లి కోలా లక్ష్మి శుక్రవారం ఉదయం హఠాన్మరణం చెందారు.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు వెంటనే మృతురాలి నివాసానికి చేరుకున్నారు.కోలా లక్ష్మి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం శోకసంద్రంలో ఉన్న కోలా విజయ్ గౌడ్,ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ గాఢ సానుభూతిని తెలియజేశారు.

**చరవాణిలో పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు,శీను బాబు :** విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,శీను బాబులు స్పందించారు.చరవాణి (ఫోన్) ద్వారా విజయ్ గౌడ్‌తో మాట్లాడి,తల్లి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని కోరుతూ వారి కుటుంబాన్ని ఓదార్చారు.

**నివాళులర్పించిన నాయకులు :** మృతురాలికి నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు,మాజీ జెడ్‌పిటిసిచొప్పరి సదానందం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,ఎస్‌సిసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజయ్య,ఏఎంసీ డైరెక్టర్ బుచ్చంరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు నూనెటి కృష్ణ యాదవ్,గాదం శ్రీనివాస్,వాజిద్ పాషా,కోటగిరి శ్రీనివాస్,దాసరి చంద్రమౌళి గౌడ్, తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు పాల్గొని సంతాపం తెలిపారు.

## కంప్యూటర్ ఆపరేటర్లను కొనసాగించాలని కోరుతూ మంత్రికి వినతి



ప్రజాపక్షం/ధర్మపురి : రెవెన్యూ శాఖ లో గత 20 సం.ల నుండి పని చేస్తున్న 632 మంది టైపిస్ట్ , కం ప్యూటర్ ఆఫరేటర్లను యధావిధిగా కొనసాగించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ను కలిసి శుక్రవారం ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.టైపిస్ట్ ,కంప్యూటర్ ఆఫరేటర్లను డిస్కాంటినేషన్ చేయమని ప్రభుత్వం మెమో జారీ చేసిన విషయాన్ని వారు మంత్రికి వివరించారు.మెమో రద్దు చేసి ఆఫరేటర్లను యాధావిధిగా కొనసాగించాలని మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ను కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీరేవంత్ రెడ్డి కి, రెవెన్యూ శాఖ మంత్రి తో మాట్లాడి టైపిస్ట్, కంప్యూటర్ ఆఫరేటర్ సేవలను వినియోగించుకునే విధంగా సహకరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందించిన వారిలో స్టేట్ యూనియన్ జనరల్ సెక్రటరీ యం. భూమేష్, జగిత్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, దేవాల గోపి,రాపర్తి రాజేందర్,నరేష్,మహేందర్ ,అర్జున్,వి నోద్, సల్మాన్,రాజేందర్,ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవతలకు మొక్కులు చెల్లింపు

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం: జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ, 16 కుల సంఘాల ఆధ్వర్యంలో మహాలక్ష్మి,గంగమ్మ,తాతమ్మ గ్రామదేవతలకు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు.గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గొల్లెం ఉరేగింపు,పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎడిపెల్లి మురళి, సర్పంచ్ తరి రామానుజం,ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య,కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,మహిళలు,గ్రామస్తులు తదితరులు.

## భీమేశ్వరాలయానికి పోటెత్తిన భక్తులు

### ప్రభుత్వ సెలవుతో పెరిగిన రద్దీ

### వేములవాడలో శివనామస్మరణ: పర్యవేక్షించిన ఇఒ రమాదేవి



ప్రజాపక్షం/ వేములవాడ : వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి క్షేత్రం శుక్రవారం భక్తులతో కిక్కిరిసిపోయింది. వారాంతపు శుక్రవారానికి తోడు, ప్రభుత్వ సెలవు దినం కూడా కావడంతో ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి సైతం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే భీమేశ్వరాలయానికి చేరుకున్న భక్తులు క్యూలైన్లలో వేచి ఉండి, స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తూ తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులు స్వామివారికి ఎంతో ప్రీతిపాత్రమైన కోడె మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన రుద్రాభిషేకం, అన్నపూజ, నిత్య కల్యాణం, చండీ హోమం, కుంకుమ పూజ తదితర విశేష పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణమంతా శివనామస్మరణతో మారుమోగింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ముందస్తుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, దర్శనాలు సజావుగా సాగేలా చర్యలు తీసుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) రమాదేవి స్వయంగా ఆలయ క్షేత్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు తగిన సహాయ సహకారాలు అందించాలని ఆమె అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. అధికారుల సమన్వయంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకుని ఆధ్యాత్మిక ఆనందంతో తిరుగుప్రయాణమయ్యారు.

# సోదర భావానికి ప్రతీక మొహర్రం

ప్రజాపక్షం/ధర్మపురి : మొహర్రం సందర్భంగా రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం ధర్మపురిలో జరిగిన మొహర్రం వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్టణంలోని నంది చౌరస్తాలో పీరీలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.తెలంగాణ రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా హిందూ, ముస్లీంలు సోదరభావంతో కలిసి పీర్ల పండుగ జరుపుకుంటారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ప్రజాస్వామ్య దేశంలో భవిష్యత్తు తరాల కొరకు ఇదే సంస్కృతిని కొనసాగించాలని మంత్రి కోరారు.గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్.దినేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, నాయకులు వేముల రాజేష్,చీపిరిశెట్టి రాజేష్,నర్సింహులు,సుముఖ్,కస్తూరి శ్రీనివాస్,గుడ్ల రవీందర్,పోచయ్య,తదితరులు ఉన్నారు.

# 28న పల్స్ పోలియో కార్యక్రమం

ప్రజాపక్షం/ముత్తారం : పోలియో రహిత భారత నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం మరో విడత పల్స్ పోలియో కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ నెల 28వ తేదీ (ఆదివారం) పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా పల్స్ పోలియో చుక్కల మందు పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ముత్తారం ప్రభుత్వ వైద్యాధికారి అమరేందర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని జీరో నుండి ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలందరికీ తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు."మన పిల్లల భవిష్యత్తు మన చేతుల్లో" అనే నినాదంతో ప్రభుత్వం చేపడుతున్న ఈ బృహత్తర కార్యక్రమంలో తల్లిదండ్రులందరూ భాగస్వాములు కావాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఆదివాసీ గిరిజన యూత్ అధ్యక్షుడిగా మహేష్



ప్రజాపక్షం/ముత్తారం:పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అమ్రాబాద్ గ్రామ ఆదివాసి గిరిజన యూత్ సంఘం నూతన అధ్యక్షుడిగా పెరుమండ్ల మహేష్,ఉపాధ్యక్షుడిగా పోలం గట్టయ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహించే వెల్పమ్మ తల్లి జాతర మొక్కులు చెల్లించే సందర్భంగా, ఆనవాయితీగా గిరిజన సంఘం యూత్ కమిటీ ఎన్నికలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగానే ఈ ఏడాది కూడా కుల పెద్దల సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గిరిజన కుల పెద్దలు తెలిపారు.ఈ వేడుకల్లో భాగంగా ఆదివాసి కులస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వెల్పమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో అశోక్,రమేష్, సంతోష్, కిరణ్,నరేష్,నర్సింగ,పోషలుతో పాటు గిరిజన నాయకులు,యువకుల తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పక్షవాతం బాధిత కళాకారుడు కొమురయ్య చీకటి అంజన్నకు ఆర్థిక సహాయం

## సిఎంఆర్ఎఫ్ కోసం ఏడాదిగా ఎదురుచూపు ఎమ్మెల్యే స్పందించాలి



ప్రజాపక్షం/పెద్దపల్లి : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 6వ డివిజన్ జనగామకు చెందిన సీనియర్ కళాకారుడు, సిపిఐ డివిజన్ నాయకుడు, తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారుడు కామ్రేడ్ సంబోధు కొమురయ్య గత ఏడాదిగా పక్షవాతంతో బాధపడుతున్నారు. కాలు, చేయి పడిపోవడంతో పని లేక,ఆదాయం లేక కుటుంబ పోషణ కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.విషయం తెలుసుకున్న సింగరేణి ఉద్యోగి, సీనియర్ కళాకారుడు, సిపిఐ అనుబంధ తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారుడు కామ్రేడ్ చీకటి అంజన్న శుక్రవారం కొమురయ్య ఇంటిని సందర్శించి ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా చీకటి అంజన్న మాట్లాడుతూ కొమురయ్య అనారోగ్యంతో బాధపడడం చాలా విచారకరమని, త్వరగా కోలుకొని తిరిగి పూర్వ స్థితికి రావాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో తోటి కళాకారులతో కలిసి కొమురయ్య తన గళాన్ని వినిపించారని గుర్తు చేశారు. నేడు కొమురయ్య కుటుంబ పరిస్థితి అధ్వాన్నంగా ఉందని, ఉపాధి లేక ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెలా మందులు, ట్రీట్మెంట్ కోసం వేల రూపాయలు ఖర్చు అవుతుండటంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు."రాష్ట్ర ప్రభుత్వం, తోటి కళాకారులు, కళాభిమానులు, దాతలు ముందుకు వచ్చి కొమురయ్యకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలి" అని చీకటి అంజన్న విజ్ఞప్తి చేశారు.సిఎంఆర్ఎఫ్ కోసం ఏడాదిగా ఎదురుచూపు...పక్షవాతానికి గురైన కొమురయ్య కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో స్వంత డబ్బుతో పాటు ఇతరుల వద్ద అప్పు చేసి లక్షలాది రూపాయలు ఖర్చు చేసి రెండు సార్లు తలకు ఆపరేషన్ చేయించుకున్నారని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేష్ కుమార్ తెలిపారు. అయినప్పటికీ కొమురయ్య ఇంకా కోలుకోలేదని, సంవత్సరం క్రితం స్థానిక ఎమ్మెల్యే కి మెడికల్ బిల్లులతో సహ సిఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. దరఖాస్తు చేసి ఏడాది గడిచినా ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే స్పందించి వెంటనే కొమురయ్యకు ఆర్థిక సహాయం అందించాలి అని రమేష్ కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో జనగామ సీనియర్ కళాకారుడు ఆరెల్లి వెంకటి పాల్గొన్నారు.

# సర్పంచ్ దంపతులపై విమర్శలు చేస్తే సహించం

## గిరిజనుల కుటుంబాలు ఆగ్రహం



ప్రజాపక్షం/ముత్తారం : సర్పంచ్ దంపతులపై విమర్శలు చేస్తే సహించేది లేదని గిరిజన కుటుంబాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.నిరుపేద గిరిజన కుటుంబాల హక్కుల కోసం పోరాడుతున్న గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి లపై కొంతమంది కాంగ్రెస్ నాయకులు రాజకీయ స్వలాభం కోసం విమర్శలు చేయడం సరైంది కాదని గిరిజన కులస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీలో శుక్రవారం గిరిజనులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓడేడ్ గ్రామ పంచాయితీ పరిధిలోని వెంకటేశ్వర్లపల్లి సర్వే నంబర్ 402లో పెద్ద ఎత్తున భూ వివాదం నడుస్తోందని తెలిపారు.గతంలో సీలింగ్ భూములుగా ప్రకటించిన నాటి నుండి, తమ తాత ముత్తాతల కాలం నుంచి ఆ భూములను తామే సాగు చేసుకుంటున్నామని గుర్తు చేశారు.అయితే, ప్రస్తుతం భూములకు డిమాండ్ పెరగడంతో కొందరు వ్యక్తులు దొంగ పట్టాలు సృష్టించి, భూములను చదును చేస్తూ పంటలు సాగు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సీలింగ్ భూముల సమస్యను పరిశీలించేందుకు ఈ నెల 23న వచ్చిన జిల్లా కలెక్టర్కు తాము స్వయంగా వినతి పత్రం సమర్పించామని గిరిజనులు పేర్కొన్నారు.గతంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ జడ్పీ చైర్మన్గా ఉన్న సమయంలో కూడా కలెక్టర్లకు పలుమార్లు వినతులు ఇచ్చామని, అయినా ఏ అధికారి కూడా తమకు న్యాయం చేయలేదని వారు వాపోయారు."అండగా నిలిచినందుకే విమర్శలా?" తమకు అన్ని విధాలుగా సహకరిస్తూ, పేద ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న సర్పంచ్ దంపతులపై కొందరు రాజకీయ స్వార్థంతో విమర్శలు చేయడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా గిరిజనులను ఇబ్బంది పెట్టే విమర్శలు మానుకొని, నిరుపేదలకు న్యాయం జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు గిరిజనులు డిమాండ్ చేశారు.

# ఈదురుగాలుల వాన: విరిగిపడ్డ చెట్టు

## రోడ్డును పునరుద్ధరించిన సర్పంచ్



ప్రజాపక్షం/ముత్తారం :పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని జిల్లాలపల్లి గ్రామంలో ఒక్కసారిగా వీచిన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కారణంగా ప్రధాన రోడ్డుపై ఒక పెద్ద చెట్టు విరిగిపడింది.దీంతో ఆ మార్గంలో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గడ్డం రాజేశం వెంటనే స్పందించారు.ఆయన స్వయంగా ఘటనా స్థలానికి చేరుకుని,స్థానికుల సహాయంతో రోడ్డుపై విరిగిపడిన చెట్టును, కొమ్మలను తొలగించారు. సర్పంచ్ తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవడంతో ట్రాఫిక్ సమస్య సర్దుమణిగింది.దీనిపై గ్రామస్థులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అక్రమ పట్టాల రద్దుపై రైతుల హర్షం



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పోతారం గ్రామంలో అక్రమ భూ పట్టాలను రద్దు చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తీసుకున్న నిర్ణయంపై నిరుపేద రైతులు సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను ఆధ్వర్యంలో రైతులు కలెక్టర్ కోయ శ్రీహర్ష చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.పోతారం గ్రామంలోని సర్వే నెంబర్ 59, మైదంబండ సర్వే నెంబర్ 113 భూముల్లో అక్రమంగా సృష్టించిన పట్టాలను కలెక్టర్ రద్దు చేశారు.కబ్జాదారుల బారి నుండి ప్రభుత్వం భూమిని తిరిగి స్వాధీనం చేసుకుని,అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేసింది.ఈ భూములను గత 8090 సంవత్సరాలుగా నమ్ముకుని సాగు చేసుకుంటున్న 48 మంది పేద రైతులకు పూర్తి న్యాయం చేయాలని ఊట్ల శ్రీను కలెక్టర్ను కోరారు.భూ అక్రమాలకు సహకరించిన అధికారులను తక్షణమే ఉద్యోగాల నుండి తొలగించి,వారిని అరెస్ట్ చేయాలని రైతులు డిమాండ్ చేశారు.సకాలంలో స్పందించి భూమిని స్వాధీనం చేసుకున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష, మంథని ఆర్డీఓ, ముత్తారం తహసీల్దార్,రెవెన్యూ సిబ్బందికి పేద రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వరి నారుమడిలోనే మొగిపురుగు నివారణతో – అధిక దిగుబడులు

ప్రజాపక్షం/ముత్తారం : వరి సాగులో మొగి పురుగు నివారణకు నారు పోలం నుంచే జాగ్రత్తలు తీసుకుంటే,తర్వాత రసాయన మందుల ఖర్చు తగ్గి పంట ఆరోగ్యంగా ఉంటుంది. దీనివల్ల రైతులు అధిక దిగుబడిని సాధించవచ్చు అని ఏఈఓ శశిధర్ ప్రకటన ద్వారా తెలిపారు.రైతులు తమ ప్రధాన పొలంలో నాటు వేయడానికి 7 రోజుల ముందు ఈ క్రింది జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు.ఒక ఎకరా ప్రధాన పొలానికి సరిపడే నారుమడిలో 800 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3G గుళికలను సిద్ధం చేసుకోవాలని,ఈ గుళికలను తగినంత పొడి ఇసుకలో బాగా కలపాలి.ఇసుక కలిపిన గుళికలను నారుమడి అంతటా సమానంగా చల్లుకోవాలని.నారుమడి దశలోనే ఈ జాగ్రత్తలు తీసుకోవడం వల్ల వరి మొక్కకు ప్రారంభం నుంచే తెగుళ్ల తట్టుకునే శక్తి లభిస్తుందని ఏఇఓ.తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి మండల అధ్యక్షుడు పరామర్శ

ప్రజాపక్షం/ముత్తారం :పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ముత్తారం గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్ గౌడ్ తల్లి లక్ష్మి శుక్రవారం మృతి చెందడం చాలా బాధాకరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం ఉదయం వరకు ఎంతో ఆరోగ్యంగా ఉంటూ,తన పనులు తాను చేసుకున్న లక్ష్మి హఠాత్తుగా మరణించడం ఆ కుటుంబానికి తీరని లోటని ఆయన అన్నారు. లక్ష్మి మరణవార్త తెలుసుకున్న దొడ్డ బాలాజీ కాసర్లగడ్డ గ్రామానికి చేరుకుని,ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం మృతురాలి కుమారుడు కోల విజయ్ గౌడ్ను,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన గాఢ సానుభూతిని తెలియజేస్తూ ఓదార్చారు.ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకోజ్ అశోక్ చారి,లక్కం ప్రభాకర్ తో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

# ఉచిత టిబి వ్యాధి నిర్ధారణ పరీక్షలు



ప్రజాపక్షం/ముత్తారం : ముత్తారం మండలం ఓడేడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం ఉచిత టిబి (క్షయ) వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. జాతీయ టిబి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఉచితంగా ఎక్స్రే ఈ హెల్త్ క్యాంప్లో గ్రామ ప్రజలకు ఉచితంగా ఛాతి ఎక్స్రేలు,తేమడ పరీక్షలను నిర్వహించారు.సందర్భంగా సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని,లక్షణాలు ఉన్నవారు వెంటనే పరీక్షలు చేయించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది,గ్రామ ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ సర్వేను పరిశీలించిన సబ్ కలెక్టర్



**ప్రజాపక్షం/సిర్పూర్ టి :** సిర్పూర్ టి మండలంలోని బెస్తవాడ డౌనల్ ఏరియాలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ సర్వేను కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యుమరేటర్ ఫారమ్‌లను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేసి, నిర్ణీత గడువులోగా త్వరితగతిన సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించి, పారదర్శకంగా నమోదు చేయాలని సూచించారు. సర్వే నిర్వహణలో బూత్ లెవల్ అధికారులు, బూత్ లెవల్ సూపర్‌వైజర్లు సమన్వయంతో పనిచేసి, అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ టి తహసీల్దార్ రహీముద్దీన్, గ్రామ సర్పంచ్ ఒడ్డెటి నాగమణి, బూత్ లెవల్ అధికారులు, బూత్ లెవల్ సూపర్‌వైజర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు ప్రజాస్వామ్యానికి బలమైన పునాది

### సర్పంచ్ ఆత్రం అనిల్ కుమార్

**ప్రజాపక్షం/జైనూర్ :** అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని లింగాపూర్ గ్రామపంచాయతీ ఇన్‌చార్జి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ఆత్రం అనిల్ కుమార్ అన్నారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలంలోని లింగాపూర్ గ్రామపంచాయతీలో శుక్రవారం నిర్వహించిన ఎస్ఐఆర్ సర్వేలో భాగంగా ఆయన బిఎల్ఓతో కలిసి ఇంటింటి సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటరు జాబితా పారదర్శకంగా ఉండేందుకు ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్వేకు ప్రజలందరూ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బిఎల్ఓ పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పరిశీలన

**ప్రజాపక్షం/జన్నారం :** భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా జన్నారం మండలంలోని మురిమడుగు పోలింగ్ కేంద్రంను ఉట్నూర్ ఆర్‌డీఓ కార్యాలయ పరిపాలనా అధికారి సబ్బా రమేష్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి నిర్వహిస్తున్న ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను ఆయన పరిశీలించారు. కార్యక్రమం పారదర్శకంగా, సమర్థవంతంగా, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## బడుగుల ఆశాజ్యోతి సాహు మహారాజ్

### భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అశోక్ మహుల్కర్

**ప్రజాపక్షం/వాంకిడి :** భారతదేశంలో బడుగు బలహీన వర్గాలు అన్ని వర్గాలతో సమానంగా అభివృద్ధి చెందితేనే దేశం సుభిక్షంగా ఉంటుందని రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్ భావించారని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు డాక్టర్ అశోక్ మహుల్కర్ అన్నారు. వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో శుక్రవారం ఛత్రపతి సాహు మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ తమ రాజ్యంలో తొలిసారిగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిన మహనీయుడు సాహు మహారాజ్ అని పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఉన్నత విద్యాభ్యాసానికి సాహు మహారాజ్ పూర్తి



సహకారం అందించారని, కొల్హాపూర్ సంస్థాన చరిత్రలో ఆయన గొప్ప పరిపాలకుడిగా, సంఘ సంస్కర్తగా చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా ఆర్గనైజర్ రోషన్, భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజీ, కార్యదర్శి రాంటేకే ప్రతాప్, రమాబాయి మహిళా మండలి అధ్యక్షురాలు కొబ్రోగడే గంగుబాయి, నాయకులు దుర్గం శ్రీనివాస్, మహత్మే రాజేంద్ర ప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

## పొన్నారం ప్రజల దాహార్తికి శాశ్వత పరిష్కారం

### గ్రామ సర్పంచ్ పెంచాల మధు

**ప్రజాపక్షం/మందమర్రి :** గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందుల నుంచి ఉపశమనం కల్పించే లక్ష్యంతో పొన్నారం గ్రామంలోని రెండో, మూడో వార్డుల్లో కొత్త బోర్‌వెల్‌ను గ్రామ సర్పంచ్ పెంచాల మధు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. చెన్నూరు నియోజకవర్గ ఎంఎల్ఏ, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీ ఆశీస్సులతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే సంకల్పంతో ఈ బోర్‌వెల్ ఏర్పాటు చేశామన్నారు. దీనివల్ల రెండు వార్డుల ప్రజలకు ఎంతోకాలంగా ఉన్న నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు ఈ సందర్భంగా గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పెంచాల అమృత, వార్డు సభ్యులు మేకల వంశీ, సూరి



మిల్లా పద్మ, శ్రీనివాస్, బోర్లకుంట లక్ష్మణ్, బొజ్జ రాజకుమారి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కడారి జీవన్ కుమార్, ఆదిల్‌పేట గ్రామ సర్పంచ్ నెందుగురి పున్నం, మండల ఉపాధ్యక్షుడు మాస్ సంతోష్, కాంగ్రెస్ నాయకులు పెంచాల రాయలింగు, బేర సమ్మయ్య, నీలం ఆనంద్,రాములు, వేల్పుల రాజారాం, గోస్కే వినయ్, నర్సిగోజు తిరుపతి, కొట్టే సంపత్, గ్రామ వీవో అధ్యక్షురాలు గోగు సుమలత, తిరుమల, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న విద్యాశాఖ అధికారులు

**ప్రజాపక్షం/మంచిర్యాల :** కార్పొరేటు ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీకి కొమ్ముకాస్తూ రాజ్యాంగం కల్పించిన విద్యాహక్కును కించపరిచేలా వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారుల దిష్టిబొమ్మను ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో శుక్రవారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, చేరాల వంశీ మాట్లాడుతూ.. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి కార్పొరేటు, ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లను ఎస్‌సి, ఎస్‌టి, బీసి, మైనారిటీ వికలాంగ పేదలకు కేటాయించాల్సి ఉండగా అధికారులు ఈ చట్టాన్ని అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పుట్టగొడుగుల్లా వెలుస్తున్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలకు నిబంధనలు ఉల్లంఘించి అనుమతులు జారీ చేస్తున్నారని విమర్శించారు. ఆయా పాఠశాలలు ఫీజుల పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించ



డాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, ఫీజుల నియంత్రణ చేపట్టి విద్యా హక్కు చట్టం ప్రకారం 25 శాతం సీట్లను పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి సతీష్ మాదిగ, దుర్గం మనీష్, ముంజంకార్ రితిక్, రౌతు శంకర్ కుమార్, శశి, ప్రశాంత్, శేఖర్ పాల్గొన్నారు.

## కామాఖ్య అమ్మవారి దర్శనానికి భక్తుల వెల్లువ

**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి పట్టణంలోని శ్రీ కామాఖ్య దేవి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే వేలాది మంది భక్తులు అమ్మవారి దర్శనం కోసం తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. భక్తుల రద్దీ కారణంగా మంచిర్యాల నుండి మందమర్రి జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి పలుచోట్ల రాకపోకలు స్తంభించాయి. ఆలయ ప్రధాన అర్చకులు మంతిని సతీశ్ ఆధ్వర్యంలో అమ్మవారికి వేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, కుంకుమ పూజలు, మహా మంగళహారతి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం మహిళా భక్తులకు సౌభాగ్య వస్త్రాల పంపిణీ చేపట్టారు. మందమర్రితో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో క్యూలైన్లు ఆలయ ఆవరణ దాటి ప్రధాన రహదారి వరకు విస్తరించాయి. రాకపోకలను నియంత్రించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మంతిని సతీశ్, పోలీసులు, భక్తులు పాల్గొన్నారు.



## తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంర శ్యామ్‌రావు కన్నుమూత



**ప్రజాపక్షం/మావల:** ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర ఉపాధ్యక్షులు చించుఘాట్ మాజీ సర్పంచ్ కుంర శ్యామ్‌రావు శుక్రవారం ఉదయం కన్నుమూశారు. ఆయన మరణవార్త ఆదివాసీ సమాజంలో తీవ్ర దిగ్భ్రాంతిని నింపింది. శ్యామ్‌రావు తుడుందెబ్బ సంఘంలో ఒక సామాన్య కార్యకర్తగా, మండల స్థాయి నుంచి తన ప్రస్థానాన్ని ప్రారంభించి, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎదిగారు. ఆదివాసీల హక్కులు, వారి సంస్కృతి, సాంప్రదాయాల రక్షణ కొరకు ఆయన నిరంతరం పోరాడారు. సమాజానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని పలువురు స్మరించుకున్నారు. ఆయన మరణం ఆదివాసీ సమాజానికి మరియు హక్కుల పోరాటానికి తీరని లోటని ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పథకాలపై కళాజాత ప్రదర్శన



**ప్రజాపక్షం/నిజాంసాగర్ :** మండలంలోని మాగి గ్రామంలో శుక్రవారం కామారెడ్డి కలెక్టర్, డీపీఆర్ఓ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలపై కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ఎస్ఐఆర్ ఓటర్ లిస్టు సవరణలో అధికారులకు ప్రజలు సహకరించాలని, ఉచిత బస్సు, 200ల యూనిట్ల కరెంటు, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేదం, రరోడ్డు భద్రత తదితర అంశాలపై కళాజాత కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు మహేంధర్, రమేష్‌రావు, రాము, నాగరాజు, రాము, సవిత, శిల్ప, దివ్య, లత, తిరుపతి, లక్ష్మి నారాయణ, పోశెట్టి, నరేష్ పాల్గొన్నారు.

## పిట్లంలో 2 కె రన్




**ప్రజాపక్షం/పిట్లం:** డ్రగ్స్ కు నో అనే నినాదంతో శనివారం పిట్లం మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో 2కె రన్ నిర్వహించారు. ఈ రన్‌లో స్థాయిక యువకులు, విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొనగా బాన్సువాడ రూరల్ సీఐ తిరుపయ్య, పిట్లం ఎస్సై బి.ఆంజనేయులు పాల్గొని మాట్లాడారు. మాదక ద్రవ్యాలు మహమ్మారిలా మారి యువత బంగారు భవిష్యత్తును పూర్తిగా నాశనం చేస్తుందన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకర జీవనాన్ని గడపాలన్నారు. ఈ దేశ భవిష్యత్తు యువతరం చేతిలో ఉందని మత్తుకు బానిసలై యువత తమ జీవితాలను నాశనం చేసుకోరాదన్నారు. పిట్లం సర్పంచు చంద్రశేఖర్, తిమ్మానగర్ సర్పంచు ప్రవీణ్, పోతిరెడ్డిపల్లి సర్పంచు హేంసింగ్, సీనియర్ నాయకులు, యువకులు, గ్రామపెద్దలు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## చేనేత సహకారసంఘం ఉపాధ్యక్షుడికి ఘన సన్మానం

**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం చేనేత సహకారసంఘం ఉపాధ్యక్షునిగా ఎన్నికైన లోక సంతోష్‌ను తెలంగాణ బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాముని సుదర్శన్ నేత శాలువా, పుష్పగుచ్ఛంతో శుక్రవారం ఘనంగా సన్మానించారు. కామారెడ్డి జిల్లాకేంద్రంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసర వేణి పరశురామ్, కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బీసీ నాయకులు రాజేంధర్, మహేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పిట్లం మండల కేంద్రానికి చెందిన లోక సంతోష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు ఉపాధ్యక్ష పదవి కట్టబెట్టినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.



# ఊర పందుల స్వైర విహారం...

## ప్రజలకు పెరుగుతున్న ఇబ్బందులు, బైక్‌ను డీకొట్టిన పందులు, యువకుడికి తీవ్ర గాయాలు, అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం, పందులను వెంటనే తరలించాలని మరోసారి డిమాండ్



**ప్రజాపక్షం / దిలావర్‌పూర్ :** గ్రామంలో ఊర పందుల స్వైర విహారం రోజు రోజుకూ పెరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ వీదుల్లో గుంపులుగా సంచరిస్తున్న పందులు వాహనాలకు అడ్డుగా రావడం, ఇళ్ళలోకి చొరబడి ఆహార పదార్థాలను పాడు చేయడం, చెత్తా చెదారాన్ని చెల్లాచెదురు చేయడం, మురికి వాతావరణాన్ని సృష్టించడం వల్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలు మార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించకపోవడంపై గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో గ్రామంలోని బంజ ప్రభాకర్ ఇంటి సమీపంలో జరిగిన ప్రమాదం మరోసారి ఊర పందుల సమస్యను వెలుగులోకి తీసుకొచ్చింది. బైక్‌పై వెళ్తున్న పీసరి బంజ సతీష్ అనే యువకుడికి ఒక్కసారిగా పందులు అడ్డుగా రావడంతో బైక్ అదుపుతప్పి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సతీష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామంలో వందల సంఖ్యలో పందులు స్వేచ్ఛగా తిరుగుతుండటంతో ప్రతి రోజు ప్రమాద భయం వెంటాడుతోంది. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు రోడ్లపై నడవటానికి కూడా భయపడుతున్నారని చెబుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పందులు ప్రమాద రహదారులపై గుంపులుగా తిరగడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పందుల కారణంగా గ్రామంలో అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. చెత్త కుప్పలను తవ్వి రోడ్లపై చెల్లాచెదురు చేయడం, మురుగు కాలువల్లో తిరగడం, అనంతరం నివాస ప్రాంతాల్లో సంచరించడం వల్ల అంటు వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దోమలు, ఈగలు పెరిగి ప్రజలు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని పేర్కొంటున్నారు. అంతేకాకుండా పందులు ఇళ్ళలోకి చొరబడి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను పాడు చేయడం, చిన్నపిల్లలను భయభ్రాంతులకు గురి చేయడం, కూరగాయల తోటలు, ఇంటి పరిసరాలను ద్వంసం చేయడం వంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. రాత్రి వేళల్లో గుంపులుగా సంచరించడం వల్ల ప్రజలు బయటకు రావడానికి కూడా ఇబ్బంది పడుతున్న పరిస్థితి నెలకొంది. సమస్య తీవ్రత దృష్ట్యా గ్రామస్తులు గ్రామ పెద్దలు ఇటీవల పందుల కాపరులతో సమావేశం నిర్వహించి పందులను గ్రామానికి దూరంగా ఉంచాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అయినప్పటికీ పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. గతంలో కూడా ఇదే సమస్యపై గ్రామస్తులు మండల కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి గ్రామంలో సంచరిస్తున్న పందులను వెంటనే తరలించాలని అధికారులను డిమాండ్ చేశారు. అధికారులు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదని వారు విమర్శిస్తున్నారు. ఇటీవల జరిగిన ప్రమాదం నేపథ్యంలో గ్రామ ప్రజలు మరోసారి అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. ఇకనైనా స్పందించి గ్రామంలో స్వైర విహారం చేస్తున్న పందుల యజమానులపై అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడకముందే శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# నూతన అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన




**ప్రజాపక్షం / పెంబి :** మండల కేంద్రంలో నూతన అంగన్వాడీ భవనానికి సర్పంచ్ మల్లపల్లి స్వామి శుక్రవారం భూమి పూజ చేశారు. NREGS 10 లక్షల నిధులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ సుతారి మహేందర్, పరమేష్, సుతారి రమేష్ , తదితరులు ఉన్నారు.

## 28న నిర్మల్‌కు ప్రొఫెసర్ కోదండరాం రాక

### ఉద్యమకారుల బయోడేటా సేకరణ

**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** తెలంగాణ జనసమితి (TJS) అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం ఈ నెల 28 (ఆదివారం) నిర్మల్ జిల్లా కేంద్రానికి రానున్నారు. సాయంత్రం 4.00 గంటలకు స్థానిక పెన్షనర్ల సంఘ భవనంలో జరిగే తెలంగాణ జనసమితి ముఖ్య సమావేశంలో ఆయన పాల్గొంటారు. తెలంగాణ ఉద్యమ నాయకులతో కలిసి, ఉద్యమకారుల అధికారిక గుర్తింపు కోసం ఈ సమావేశంలో బయోడేటాలను సేకరించనున్నారు. 2014 వరకు తెలంగాణ జేఏసీ (TJAC) తో కలిసి ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న అభ్యర్థులు తమ బయోడేటా యొక్క రెండు కాపీలతో ఈ సమావేశానికి హాజరుకావాలని నిర్వాహకులు కోరారు. **ముఖ్య గమనిక :** సేకరించిన వివరాలను క్రోడీకరించి, ఆదిలాబాద్ మరియు నిర్మల్ జిల్లాల ఉద్యమకారుల తుది జాబితాను రూపొందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళనున్నారు. కావున, ఉమ్మడి జిల్లా పరిధిలోని తెలంగాణ ఉద్యమకారులు, కళాకారులు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కన్వీనర్ శ్రీనివాస రాజు, ఆరెపల్లి విజయ్ కుమార్, మరియు ఎం.సి. లింగన్న ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

# అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని పిప్రి గ్రామంలోని కోంద్రు భోజన్న తండ్రి భోజన్న, వయస్సు 36, మద్యానికి బానిసై అప్పుల బాధ భరించలేక ఇంట్లో నే ఫ్యాన్‌కు ఉరివేసుకొని చనిపోయాడు. ఎస్సై అశోక్ మాట్లాడుతూ కోంద్రు భోజన్నమద్యానికి బానిసై అప్పుల బాధకు మరియు గతంలో కూతుర్ల ఆరోగ్యం బాగోలేక ఆస్పత్రిలో చూపించడం జరిగింది. అందువల్ల భోజన్నకు అప్పులు కాగా మానసిక ఒత్తిడితో అప్పుల బాధ భరించలేక ఉచివేసుకోవడం జరిగిందని తెలిపారు. భార్య ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేపడతామన్నారు.

## అర్లీ, గొడిసెర గ్రామాలలో పారిశుద్ధ్య పనులు ముమ్మరం

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని అర్లీ, గొడిసెరలోని పారిశుద్ధ్య కార్మికులు గ్రామంలోని మురికి కాలువలు, డ్రైన్లు శుభ్రపరిచారు. వర్షాకాలం సందర్భంగా గ్రామంలోని చెత్తా చెదారం లాంటివి ఉండకుండా డ్రైన్‌లను, మురికి కాలువలను శుభ్రపర్చడం జరిగిందనీ తెలిపారు.

# బోథ్ మండలంలో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ప్రారంభం



**ప్రజాపక్షం / బోథ్ :** బోథ్ మండల కేంద్రంలోని 269 పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని ఆత్మ చైర్మెన్ గొర్ల రాజు యాదవ్, బోథ్ మండల కాంగ్రెస్ కన్వీనర్ మెరుగు భోజన్న శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి బీఎల్ఓలతో కలిసి ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు తప్పనిసరిగా నమోదు కావాలని, నమోదైన వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సవరించుకోవాలని, కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూల స్తంబమని ప్రతీ అర్హుడి ఓటు జాబితాలో నమోదు కావడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ SIR ప్రక్రియను ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. బోథ్ మండలంలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో ఈ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి సహకారం అందిస్తామని నాయకులు తెలిపారు. బి.ఎల్.ఓ. సగ్గం శాంత, బీఎల్ఏ2 సూపర్‌వైజర్ మహమ్మద్ భాయ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కుర్మె మహేందర్, ఉప సర్పంచ్ విజయ రాజారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహాదాస్, మాజీ ఎంపిటీసీ ఉమేష్, శేక్ అబుద్, అచ్చుతానంద్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి వేడుకలను నిర్మల్ జిల్లా కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీ.ఎస్పీ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ మాట్లాడుతూ, కొల్హాపూర్ సంస్థానంలో బహుజనులకు తొలిసారిగా యాభై శాతం రిజర్వేషన్లు కల్పించిన మహనీయుడు సాహు మహారాజ్ అని కొనియాడారు. బుద్ధుడు, కబీర్, పూలే ఆశయాలతో అంటరానితనం, నిర్మూలనకు, వితంతు వివాహాలకు, కుల నిర్మూలనకు ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఉన్నత విద్యకు, మూక్‌నాయక్ పత్రికకు సాహు మహారాజ్ అందించిన సహకారం మరవరానిదన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చింతకుంట రాజేశ్వర్, లక్ష్మీ యాదవ్, చెరుకురాజ్యం, పడిగెల రాజేష్, కాటం ప్రభాకర్, బోసెప్ గంగారాం, పవార్ లక్ష్మ ణ్, గంగాధర్, క్యాతం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో బోథ్ మండల కాంగ్రెస్ నూతన కన్వీనర్‌కు సన్మానం



**ప్రజాపక్షం / బోథ్ :** బోథ్ ఉడల కాంగ్రెస్ నూతన మండల కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టిన మెరుగు భోజన్నని సిపిఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజా సంక్షేమం కోసం అన్ని ప్రజాస్వామ్య శక్తులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బి.గోవర్ధన్, మున్సిప్, నరేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు.. రూ.3 లక్షల ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఆడంబరాలకు పోకుండా తమ కుమార్తె జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహించి డాక్టర్ కుంట రమనేశ్వర్ స్రవంతి దంపతులు ఆదర్శంగా నిలిచారు. డాక్టర్ కావేరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక కావేరి కుటీర్‌లో కుంట ఆరాధ్య 12వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రమనేశ్వర్ దంపతులు పలువురు పేద విద్యార్థుల విద్యభ్యాసానికి సుమారు. రూ.3 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గత ఐదేళ్ళుగా వీరు తమ కుమార్తె పుట్టినరోజున కరోనా బాధితులకు, అనాథ ఆశ్రమాలకు, దివ్యాంగులకు మరియు పేద విద్యార్థులకు చదువు ఆగిపోకుండా చేయూతనిస్తున్నారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న కావేరీ ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ అప్పాల చక్రధారి, ప్రముఖ కవి డాక్టర్ తుమ్మల దేవరావు, డాక్టర్ రామకృష్ణలు మాట్లాడుతూ, సమాజంలో హృదయ వైశాల్యమే దానశీలతకు నిదర్శనమనీ, చేతికి వచ్చిన సంపద కన్నా దానంగా ఇచ్చిన కీర్తి శాశ్వతంగా నిలిచిపోతుందని రమనేశ్వర్ దంపతుల సేవలను కొనియాడారు.

# క్యాన్సర్ చికిత్సలో హైపర్‌సైట్ సాంకేతికతతో కొత్త అధ్యాయం

**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** కాన్సర్ చికిత్స రంగంలో సాంకేతిక అభివృద్ధి రోగులకు మెరుగైన ఫలితాలను అందిస్తోందని యశోద హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ క్యాన్సర్ నిపుణురాలు డా.స్రవంతి రెడ్డి తెలిపారు. శుక్రవారం నిర్మల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ క్యాన్సర్‌పై అవగాహన, ముదస్తు గుర్తింపు ఆధునిక చికిత్సా విధానాల ప్రాధాన్యతను వివరించారు. ఒకప్పుడు క్యాన్సర్‌ను ప్రాణాంతక వ్యాధిగా భావించేవారని, అయితే ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన ఆధునిక వైద్య సాంకేతికత వల్ల చివరి దశలో ఉన్న రోగులు సైతం ఎక్కువ కాలం సాధారణ జీవితాన్ని కొనసాగించే అవకాశాలు పెరిగాయని పేర్కొన్నారు. యశోద ఆసుపత్రిలో ఇటీవల అందుబాటులోకి వచ్చిన హైపర్‌సైట్ అడ్వాన్స్‌డ్ రేడియేషన్ వ్యవస్థ కణితులను అత్యంత కచ్చితత్వంతో గుర్తించి చికిత్స అందించగలదని ఆమె వివరించారు. ఈ సాంకేతికత ద్వారా గుండె, ఊపిరితిత్తులు వంటి కీలక అవయవాలపై రేడియేషన్ ప్రభావం తగ్గి క్యాన్సర్ కణాలపైనే లక్ష్యంగా చికిత్స అందించడం సాధ్యమవతుందని తెలిపారు. క్యాన్సర్ అనేది ఒకే వ్యాధి కాకుండా వందకుపైగా రకాల వ్యాధుల సమహారమని పేర్కొన్న డా.స్రవంతిరెడ్డి రొమ్ము, ఊపిరితిత్తులు, కాలేయం, జీర్ణవ్యవస్థ, గర్భాశయ ముఖద్వారా, ప్రొస్టేట్, రక్తం చర్మానికి సంబంధించిన క్యాన్సర్లు ఎక్కువగా కనిపిస్తున్నాయని చెప్పారు. నోటిపూతలు, దీర్ఘకాలిక గొంతునొప్పి జీర్ణవ్యవస్థలో అసాధారణ మార్పులు వంటి లక్షణాలు రెండు వారాలకు పైగా కొనసాగితే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. చాలా మంది రోగులు ప్రారంభ లక్షణాలను సాధారణ ఆరోగ్య సమస్యలుగా భావించి పరీక్షలు ఆలస్యం చేయడం వల్ల వ్యాధి ముదిరే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆంఓళన వ్యక్తం చేశారు.

# బీర్‌పూర్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దర్శించుకున్న మంత్రి

**ప్రజాపక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీర్పూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానములో ప్రత్యేక పూజలు చేసినా తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ దేవస్థాన సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో అర్చకులు వేద పండితులు స్వాగతం పలికినారు.తదుపరి దర్శన తదుపరి దేవస్థానం వెనుక భాగంలో భక్తుల సౌకర్యార్థం ఫ్లోరింగ్ పెంచుటకు గాను శంకుస్థాపన మంత్రి శాసన సభ్యులు చేతుల మీదుగా చేయటం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్,బీర్పూర్ సర్పంచ్ హరీష్,దేవస్థానం కమిటీ సభ్యులు,మండల సర్పంచులు ఫోరం అధ్యక్షులు రాజగోపాల్ రావు,కే డిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ల రాంచందర్ రావు, మండల అధికారులు,బీర్పూర్ ధర్మపురి మండలాల ప్రజాప్రతినిధులు,నాయకులు,పాల్గొన్నారు.

## మంత్రి ఆదేశంతో 4 రోజుల్లోనే విద్యార్థినికి స్కూటీ

**ప్రజాపక్షం /పెగడపల్లి :** వికలాంగుల శ్రేయస్సుకు తెలంగాణప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అన్నారు.మండల పరిధిలోని నంచర్ల గ్రామానికి చెందిన వికలాంగ విద్యార్థిని బుర్ర హారికకు ప్రభుత్వం మంజూరు చేసిన త్రీ వీలర్ స్కూటర్‌ను శుక్రవారం రాములు గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.నాలుగు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ నంచర్ల గ్రామాన్ని సందర్శించారు.ఆ సమయంలో వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో పీజీ చదువుతున్న వికలాంగ విద్యార్థిని బుర్ర హారిక మంత్రిని కలిసి తన బాధను వివరించింది.తానే ఒక పేద కుటుంబానికి చెందిన వ్యక్తినని,నిత్యం కాలేజీకి వెళ్లి రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని,తనకు ఒక స్కూటీ ఇప్పించాలని కోరింది. విద్యార్థిని అభ్యర్థనపై మంత్రి లక్ష్మణ్ కుమార్ తక్షణమే స్పందించి, ఫోన్ ద్వారా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు అధికారులు వేగంగా స్పందించి,హారిక ఇంటికే త్రీ వీలర్ స్కూటర్‌ను పంపించారు.ఈ వాహనాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ చేతుల మీదుగా లబ్ధిదారురాలికి అందజేశారు. ఉపసర్పంచ్ ఎడ్ల శ్యామ్ సుందర్ రెడ్డి,వార్డు సభ్యులు మేక రాయమల్లు, కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు పోడేటి గంగాధర్, లింగాల తిరుపతి,వడ్లూరి నరేష్,బుర్ర సంపత్ కుమార్, హారిక తండ్రి సత్యం,పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఓటర్ల జాబితా ప్రత్యేక పరిశీలన సర్వే

**ప్రజాపక్షం/ముత్తారం :**గ్రామంలో ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర పరిశీలన కార్యక్రమం శుక్రవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలో ఓడేడు గ్రామంలో అత్యంత ముమ్మరంగా సాగింది.ఎన్నికల అధికారుల బృందం గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్తూ, క్షేత్రస్థాయిలో ఓటర్ల వివరాలను సేకరిస్తూ సర్వే నిర్వహించారు.ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో సక్రమంగా నమోదై ఉండేలా చూడడం జరిగింది.ఓటర్ల జాబితా నమోదు, సవరణల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగడానికి గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు.

# ఫాసిస్ట్ పాలన సాగిస్తున్న మోదీ ప్రభుత్వం

**ప్రజాపక్షం/నిజామాబాద్ రూరల్‌:** ఆదర్శ కమ్యూనిస్టు కార్మికవర్గ పోరాట యోధుడు కా॥ డివి కృష్ణ 4వ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రేడియో స్టేషన్ ఎదురుగా గల డీవీకె నగర్ వద్ద కా॥ డివి కృష్ణ స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యురాలు కా॥ రమ ఆవిష్కరించగా పార్టీ శ్రేణులు డివికె స్థూపం వద్ద నివాళులర్పించి అర్బన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ అధ్యక్షతన న్యూఅంబేడ్కర్ భవన్‌లో జరిగిన స్మారకోపన్యాసనాలలో 'ఆర్థిక సంక్షోభం ప్రజలకు సవాళ్లు', 'దేశంలో పెరుగుతున్న ఫాసిజం', డివికె సిద్ధాంత రాజకీయ కృషి అంశాలపై వ క్తలు మాట్లాడారు. ఈ సందర్భంగా రమ, రాంచందర్ మాట్లాడుతూ దేశంలో ప్రపంచంలో తీవ్రమైన ఆర్థిక సంక్షోభం తలెత్తతుందన్నారు. సామ్రాజ్యవాదులు యుద్ధాలను ప్రజల నెత్తి మీద రుద్ది, భారాలను విధ్వంసాలను మిగుల్చుతున్నారన్నారు. బడాకార్పోరేట్ కంపెనీల లాభాల కోసం ప్రపంచం, దేశం దాసోహమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. మోడీ 12 ఏళ్ల పాలన రాజ్యాంగ మౌలిక వ్యవస్థలన్నింటిని లోబర్చుకుందన్నారు. మతప్రాతిపదికన ఫాసిజానికి రోడ్డు నిర్మించిందన్నారు. ముస్లింలను ఇతర మతాలనే కాకుండా కమ్యూనిస్టులను, విప్లవకారులను చివరికి ప్రతిపక్షాలను నిర్మూలించాలనే వైఖరిని మోడీ ప్రభుత్వం చేపట్టిందని ఆరోపించారు. బలమైన ప్రజా ఉద్యమ నిర్మాణమే ఈ ఫాసిస్టు ప్రభుత్వానికి విరుగుడు అవుతుందన్నారు. ప్రజలను ఆ వైపుగా మరింత చైతన్యం చేసినప్పుడే కా॥ డివి కృష్ణకు నిజమైన నివాళి అవుతుందన్నారు. కార్యక్రమంలో అరుణోదయ కళాకారులు పాటలతో చైతన్యం చేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, రామకృష్ణ, డివి కృష్ణ సోదరులు, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకన్న, రాజేశ్వర్, దేవరాం, గంగాధర్, ముత్తెన్న, రవీందర్, సుధాకర్, మల్లేష్, కిషన్, రమేష్, మురళి, రాజేశ్వర్, సత్తెక్క, గోదావరి, సంధ్యారాణి, గణేష్, అనిల్, సురేష్, నవీన్, సాయిబాబా, నారాయణ, కిరణ్, సాయరెడ్డి, బీక్ సింగ్, అమూల్య, పద్మ, అషూర్, నసీర్, లింగం, వినోద్, సురేష్ పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్ వెలుగులు

**ప్రజాపక్షం/ఎడపల్లిః** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్ సరఫరా పథకం ద్వారా చిన్నారులకు ఎంతో మేలు చేకూరనుంది. ముఖ్యంగా వేసవి కాలంలో ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులు పడే చిన్నారులు కోసం, అంగన్‌వాడీ కేంద్రాల్లో మెరుగైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ వినూత్న చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా శుక్రవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో కొత్త విద్యుత్ మీటర్లను బిగించి, ఉచిత విద్యుత్ సరఫరాను అధికారికంగా ప్రారంభించారు. నిజామాబాద్ విద్యుత్ ఏడీఈ(కన్‌స్ట్రక్షన్) తోట రాజ శేఖర్, స్థానిక సర్పంచ్ నీరడి జ్యోతి రవి కుమార్ కలిసి మెయిన్ స్విచ్‌ను ఆన్ చేసి విద్యుత్ సరఫరాను లాంఛనంగా మొదలు పెట్టారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఏడీఈ తోట రాజ శేఖర్, సర్పంచ్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 430అంగన్‌వాడీ కేంద్రాలకు ఈ సదుపాయాన్ని విస్తరించబోతున్నామని, ఇందులో భాగంగా ఇప్పటి వరకు జిల్లాలో అనేక విద్యుత్ మీటర్లను విజయవంతంగా అమర్చడం జరిగిందని ఆయన వివరించారు. పోచారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో విద్యుత్ మీటరు కనెక్షన్ ఏర్పాటు చేసిన అనంతరం గ్రామ సర్పంచ్ నీరడి జ్యోతి రవి కుమార్ మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్ అందించి చిన్నారులకు వేసవి వేడి నుంచి ఉపశమనం కలిగిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి, ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఉప సర్పంచ్ జక్కు పూజిత, వార్డు సభ్యులు తాడెం మమత, దండెం సాయిలు, విడిసి క్యాషియర్ ఒడ్డెట్టి లక్ష్మీనారాయణ, బజానోళ్ల నవీన్, శంకర్, ప్రేమనంద్, గోపి, అంగన్‌వాడీ గ్రామస్తులు పాల్గొన్నారు.



## వర్షం లేక ఎండుతున్న నారు మల్లు.. పరేషాన్ అవుతున్న రైతులు

**ప్రజాపక్షం/మోర్తాడ్‌ః** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని ఆయా గ్రామాలలో వర్షాలు పడకపోవడంతో మోర్తాడ్ మండల కేంద్రంతో పాటు దోన్‌పాల్, వడ్యాట్, సుంకెట్, తిమ్మాపూర్, పాలెం, గాండ్లపేట్, దొన్కల్, ధర్మోర, శెట్పల్లి తదితర గ్రామాలలో వ్యవసాయం చేస్తున్న రైతులు నారుపోసి నీరు లేక వర్షాల కొరకు ఎదురుచూస్తున్నారు. ఆయా గ్రామాలలో వర్షం పడితే బాగుంటుందని రైతులు పండిస్తున్న పంటలకు ఎక్కువ శాతం వర్షమే ఆధారమని వర్షం పడటం వల్ల ఆయా పంటలకు మేలు జరుగుతుందని చీడపీడలు పట్టవని మొక్కజొన్న, సోయాబీన్, పసుపు, నారుమల్లు వర్షం పడటం వల్ల బాగా ఎదుగుతాయని స్థానిక రైతులు తెలిపారు. ఈ సంవత్సరం ఆశించినంత వర్షాలు ఉన్నాయో లేవో అని రైతన్నలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. లేదో అధిక దిగుబడులు వస్తాయో లేదో అని సందిగ్ధంలో ఉన్నారు. వర్షాలు కురవాలని ఆయా గ్రామాలలో కొందరు రైతులు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఏది ఏమైనా వర్షాలు కురిసి రైతన్నలకు పంటలు సంవృద్ధిగా పండితేనే ప్రజలంతా సుఖశాంతులతో ఉంటారని మండల ప్రజలు తెలిపారు.

## వర్షాభావ పరిస్థితులతో గ్రామ దేవతలకు జలాభిషేకాలు

**ప్రజాపక్షం/ఎడపల్లిః** వర్షాభావ పరిస్థితులు అధిగమించి వర్షాలు సంవృద్ధిగా కురిసి, పాడి పంటలతో రైతులు, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుతూ నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం ఠాణాకలాన్ గ్రామంలోని దేవతామూర్తులకు శుక్రవారం గోదావరి జలాలతో జలాభిషేకం నిర్వహించారు. కోస్లీలోని గోదావరి నుంచి జలాలు తీసుకువచ్చి డప్పు వాయిద్యాల మధ్య గ్రామంలో ఉన్న దేవతామూర్తులకు జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభమై నెల నెల రోజులు కావస్తున్నా వర్షాలు కురవకపోవడంతో పంటలు వేసుకోవడానికి సాగునీరు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, వేసిన పంటలు సైతం సాగు నీళ్లు లేక ఎండిపోతే పరిస్థితులు ఉన్నాయని, వరుణుడు కరుణించి వర్షాలు సంవృద్ధిగా కురిసి పాడి పంటలతో పాటు ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ గ్రామ పంచాయతీ పాలకవర్గం గ్రామస్థుల ఆధ్వర్యంలో గోదావరి జలాలతో గ్రామంలో ఉన్న మహాలక్ష్మి, పోచమ్మ, మైశమ్మ, హనుమాన్ ఆలయాలలో దేవతలకు అభిషేకం నిర్వహించడం జరిగిందని అన్నారు. మొక్కులు తీర్చుకున్నామని అన్నారు. సర్పంచ్ గెంటె అలేఖ్య శ్రీనివాస్, గ్రామ పెద్దలు సూర కిరణ్, ఆకుల సురేష్, పాల్దె రాజరెడ్డి, గుండ శ్రీనివాస్, దేవేందర్, పాల్దె శ్రీనివాస్, సాకలి లడ్డు, సంతోష్, ముఖేష్, బిల్లా అనిల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 29న ఒలంపిక్ రన్

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** 29న జిల్లా కేంద్రంలో ఒలంపిక్ రన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఇన్‌చార్జి అధ్యక్షులు ప్రవీన్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ బొబ్బిలి నర్సయ్యశుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఫిట్‌నెస్ ఐక్యతను పెంపొందించటానికి ముఖ్యంగా విద్యార్థి లోకంలో ఒలంపిక్ విలువలను చాటి చెప్పడానికి జూన్ 29న ప్రతిష్టాత్మకమైన 'ఒలంపిక్ రన్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరవుతుండగా ఒలంపిర్ రన్‌లో 29 స్కూల్స్ పాల్గొంటున్నాయని తెలిపారు. 29న ఉదయం 10 గంటలకు రాజరాజేంద్ర చౌరస్తా నుండి ప్రారంభమైన డిఎస్‌ఎ గ్రౌండ్‌లో ముగుస్తుందని తెలిపారు. ఒలంపిక్ రన్‌లో పాల్గొనే విద్యార్థులు ఆన్‌లైన్ లింక్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లా క్రీడా రంగానికి ఈ కార్యక్రమం ఒక గొప్ప మైలురాయిగా నిలిచేలా మీ విద్యాసంస్థల నుండి అత్యధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహించాలని జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సభ్యులు కోరారు.

## ఇంటింటికి సర్ : వినయ్‌రెడ్డి



**ప్రజాపక్షం/మాక్లూర్ః** మండలంలోని ధర్మోరా గ్రామంలో ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇంటింటికి సర్ చేపడుతున్న బూత్ లెవల్ ఆఫీసర్లతో మండల కాంగ్రెస్ అధ్యక్షులు దయాకర్‌రావుతో కలిసి ఓట్ల వివరాలు అడిగి తెలుసుకుని ప్రతి ఒక్క ఓటును జాగ్రత్తగా స్క్రీనింగ్ చేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌కుమార్ రెడ్డి సూచించారు. ఏ ఒక్క నిజమైన ఓటు కూడా పోవద్దని దానికి సంబంధించిన విధి విధానాలు తెలుసుకుని కాంగ్రెస్ బిఎల్‌ఎ ఏజెంట్లకు వివరించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఎల్‌ఓలు, ప్రజలు పాల్గొన్నారు.

## జూన్ 30లోపు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

ఎఓ సిద్ధిరామేశ్వర్



**ప్రజాపక్షం/ఎడపల్లిః** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని రైతు సోదరులు 202526, 202627 సంవత్సరాలకు గాను ఇప్పటి వరకు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోని అర్హులైన రైతులు ఈ నెల 30వ తేది లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎడపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధి రామేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకొని వారు తమకు సంబంధించిన రైతు వేదికలలో ఏఈఓ ను సంప్రదించి తమ దరఖాస్తులను సమర్పించాల్సిందిగా కోరారు. జూన్ 15 2026లోపు పట్టా పాస్ బుక్ రిజిస్ట్రేషన్ అయిన రైతులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. రైతు భ రోసా దరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ కాఫీ, ఆధార్ కార్డు జిరాక్స్ కాఫీ బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ కాఫీలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, గడువు ముగిసేలోపు అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని ఏఓ సిద్ధి రామేశ్వర్ సూచించారు.

## నేడు నిజామాబాద్‌కు కోదండరామ్

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ప్రభుత్వం నియమించిన కమిటీ మెంబర్‌గా టీజెఎసి అధ్యక్షులు ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఎమ్మెల్సీ కోదండరాం రానున్నారు. శనివారం నగరంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల సలహాలు, సూచనల కోసం ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజెసీ చైర్మన్ గోపాల శర్మ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పని చేసిన ఉద్యమకారుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని శనివారం నిర్వహించనున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యమకారుల కోసం ప్రభుత్వానికి సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గంగారాం, దాదన్నగారి విఠల్‌రావు, హుస్సేన్, నజీర్ పాల్గొన్నారు.